

# ఎన్.పి.వి. ద్రావణంతో వేరుశనగ లద్దెపురుగు నివారణ

పొగాకులద్దెపురుగు వేరుశనగ, కంది, మిరప, టమాటో పంటలను ఆశించి తీవ్రనష్టాన్ని కలగజేస్తుంది. దీని నివారణకు ఎన్.పి.వి (న్యూక్లియార్ పాలీ హెడ్రోసిస్ వైరస్) బాగా ఉపయోగపడుతుంది. ఇది పురుగులకు రోగం కలిగించే వైరస్. ఈ వైరస్ వల్ల చనిపోయిన పురుగులనుండి దీనిని తయారుచేస్తారు.

తయారు చేసి వాడే విధానము: ఎన్.పి.వి వ్యాధితో చనిపోయిన పురుగులు తలక్రిందులుగా వేలాడుతూ మొక్కలమీద కనబడుతాయి. ఇటువంటి 200 పొగాకు లద్దెపురుగులను సేకరించి మెత్తగా నూరాలి. నూరగా వచ్చిన ద్రావణాన్ని వడగట్టి 100 లీటర్ల నీటిలో కలపాలి. దీనికి 500గ్రాముల బెల్లము, 100 మి.లీ గంజి, 50–100గ్రాముల నీలిమందును కలిపి ఒక ఎకరా పైరుపై పిచికారీ చేయాలి. అవసరాన్నిబట్టి వారంరోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేయాలి. ఈ వైరస్ ద్రావణాన్ని సాయంత్రవేళల్లో మాత్రమే పిచికారి చేయాలి.

ఈ వైరస్ ద్రావణాన్ని పిచికారీ చేసిన 2–5 రోజులలో పురుగులు వైరస్ వ్యాధితో చనిపోయి మొక్కలపై కొమ్మలనుండి వ్రేలాడుతూ కనబడుతాయి. మరో 10 రోజులలో ఈ వ్యాధి పొలంలో మిగిలిన పురుగులకు కూడా సోకి అవి కూడా చనిపోతాయి.

గమనిక: ఈ ఎన్.పి.వి ద్రావణం లద్దెపురుగు మొదటి రెండు దశల్లో బాగా పని చేస్తుంది.

# ఎన్.పి.వి. వైరస్ తయారి





*వివరాలకు సంప్రదించండి:*

*సి.మనోహర్ రాజ - 9441532150*

*శాకమూరి శ్రీనివాసులు - 9985424274*

*పి.బాలహుస్సేన్ రెడ్డి - 9848420373*